# రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం - బాసర

బాసర, నిర్మల్ (జి), తెలంగాణ, ఇండియా - 504 107

## ప్రవేశ ప్రకటన - 2023

**No. 4/ RGUKT(TS)/ B.Tech./Admissions/2023** **Date: 01-06-2023**

2023-24 విద్యా సంవత్సరం కొరకు RGUKT-బాసర (తెలంగాణ)లో 6-సంవత్సరాల సమీకృత బీటెక్ ప్రోగ్రాము మొదటి సంవత్సరం ప్రవేశం కోసం అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరడమైనది. దరఖాస్తు చేసుకొనే విధానం: దరఖాస్తు ఆన్‌లైన్ ద్వారా సమీపంలోని టి.యస్ ఆన్‌లైన్/ మీసేవా/ విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ **www.rgukt.ac.in**లో దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు **05-06-2023** నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేది: **19-06-2023.** మరిన్ని వివరాల కోసం **www.rgukt.ac.in** ని సందర్శించండి.

సం/- డైరెక్టర్

DIPR RO. No. 2500-PP/ CL/ADVT/1/2023-24, Dt. 30-5-2023

# రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం–బాసర

బాసర, నిర్మల్(జి), తెలంగాణ, ఇండియా–504107

No. 4/RGUKT(TS)/B.Tech/Admissions/2023 ప్రవేశ ప్రకటన – 2023 తేది: 01.06.2023

2023–24 విద్యా సంవత్సరం కొరకు, RGUKT – బాసర (తెలంగాణ)లో 6–సంవత్సరాల సమీకృత బీటెక్ ప్రోగ్రామ్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరడమైనది. దరఖాస్తు చేసుకొనే విధానం: దరఖాస్తు ఆన్‌లైన్ ద్వారా సమీపంలోని టి.యస్. ఆన్‌లైన్/మీ సేవా/విశ్వవిద్యాలయ వెబ్‌సైటు www.rgukt.ac.inలో దరఖాస్తు చేసుకోవచ్చును. అభ్యర్థులు 05.06.2023 నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేది: 19.06.2023 మరిన్ని వివరాల కొరకు కోసం www.rgukt.ac.inని సందర్శించండి.

DIPR RO.No.2500-PP/CL/ADVT/1/2023-24, Dt: 30.05.2023 సం/– డైరెక్టర్

# ట్రిపుల్ ఐటీ పిలుస్తోంది..

- 2023-24 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల
- ఆరేళ్ల బీటెక్ సమీకృత కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం
- జూన్ 5 నుంచి 19 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరణ
- జూన్ 26న ఎంపికైన విద్యార్థుల జాబితా విడుదల

IV

- ఆరేళ్ల బీటెక్ సమీకృత కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం
- జూన్ 5 నుంచి 19 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరణ
- జూన్ 26న ఎంపికైన విద్యార్థుల జాబితా విడుదల

# ట్రిపుల్ ఐటీ పిలుస్తోంది

**హెల్ప్‌లైన్ నంబర్లు**
**74160 02245, 74160 58245, 74161 22245**



బాసర ఆర్జీయూకేటీ యూనివర్సిటీ

## 2023-2024 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల

బాసర, మే 31 : నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీ యూనివర్సిటీలో 2023-24 విద్యాసంవత్సరానికి ప్రవేశాల నోటిఫికేషన్‌ను ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ వెంకటరమణ, డైరెక్టర్ సతీశ్‌కుమార్ బుధవారం విడుదల చేశారు.

### 0.4 జీపీఏ కలిపేది వీరికే..

ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు, నాన్ రెసిడెన్షియల్ పాఠశాలలు, జడ్పీ హైస్కూల్, మున్సిపల్ హైస్కూల్, సాంఘిక సంక్షేమ మోడల్ స్కూళ్లలో చదివిన విద్యార్థులకు 0.4 జీపీఏ కలపనున్నారు. ట్రిపుల్ ఐటీలో 85 శాతం సీట్లను స్థానికంగా, మిగిలిన 15 శాతం సీట్లను మెరిట్ కోటాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు కేటాయించారు. అలాగే గ్లోబల్ కేటగిరీలో ఇతర రాష్ట్రాల వారికి 5 శాతం, ఎన్ఆర్ఐ కోటాకు 2 శాతం సీట్లను కేటాయించారు. రాష్ట్రపతి ఉత్తర్వులు 371 ఆర్టికల్ డీ సెక్షన్ 95, 2014 మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

### గ్రేడు పాయింట్లు సమానమైతే ఇలా..

ట్రిపుల్ ఐటీలో సీటు కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సంబంధిత కేటగిరీలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు సాధించిన జీపీఏ సమానమైతే వరుసగా గణితం, సైన్స్, ఇంగ్లిష్ , సోషల్, ఫస్ట్ లాంగ్వేజ్‌లో ఎక్కువ మార్కులు వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తారు. ఇవన్నీ సమానంగా ఉంటే విద్యార్థి పుట్టిన తేదీ ప్రకారం ఎవరు పెద్దవారైతే వారికి సీటును కేటాయించనున్నారు. ఇవి కూడా సమానంగా ఉంటే. పదో తరగతి విద్యార్థి హాల్‌టికెట్‌లో రాండామ్ ఎవరికి తక్కువ ఉంటే వారికి ఎంపిక చేస్తారు.

### కౌన్సెలింగ్‌లో సమర్పించాల్సిన ధ్రువీకరణ పత్రాలు

ఆన్‌లైన్‌లో దరఖాస్తులో సమర్పించేటప్పుడు ఇచ్చిన రసీదు, మార్కుల జాబితా, నివాస సర్టిఫికెట్, టీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు, దివ్యాంగులైతే వైకల్య నిర్ధారణ సర్టిఫికెట్, సైనిక ఉద్యోగ పిల్లలైతే అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, ఎన్‌సీసీ, స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు వాటికి సంబంధించి అధికారి జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుంది.

### హెల్ప్‌లైన్ నంబర్లు..

దరఖాస్తు చేసుకునేటప్పుడు ఏమైనా సందేహాలు ఉంటే ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు మూడు హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేయవచ్చు సంబంధిత నంబర్లు. 7416002245, 7416058245, 7416122245.

### త్వరలో బీటెక్‌లో ఖాళీ సీట్లను భర్తీ చేస్తాం..

బాసర ట్రిపుల్ ఐటీలో ఆరేండ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులో భాగంగా మొదటి, రెండు సంవత్సరాలు పీయూసీ-1, పీయూసీ -2 ఉంటుంది. మిగతా నాలుగేండ్లు బీటెక్ ఇంజినీరింగ్ విద్యావిధానం ఉంటుంది. ప్రతి యేడాది మొదటి రెండు సంత్సరాలు పూర్తయిన తర్వాత కొందరు విద్యార్థులు ఇక్కడి నుంచి వెళ్లి ఇతర కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్నారు. అలా వెళ్లడం వల్ల బీటెక్‌లో సీట్లు ఖాళీగా ఉంటున్నాయి. అయితే ఈ ఏడాది సీట్లను భర్తీ చేసేందుకు వీలుగా ప్రభుత్వ అనుమతితో ఒక కమిటీ వేశామని, త్వరలోనే కమిటీ నిర్ణయాల మేరకు ఖాళీ సీట్లను భర్తీ చేస్తామని ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ వెంకటరమణ అన్నారు. ఈ సీట్లను గ్లోబల్ కేటగిరీ కింద భర్తీ చేసి యేటా 1.37 లక్షలు విద్యార్థి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వీసీ వెంకటరమణ, డైరెక్టర్ సతీశ్‌కుమార్, అడ్మిషన్ కో-ఆర్డినేటర్లు, అడ్మిషన్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

### రిజర్వేషన్లు ఇలా..

- ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10, బీసీ - ఏ 7, బీసీ - బీ 10, బీసీ - సీ 1, బీసీ - డీ 7, బీసీ -ఈ 4 శాతం.
- ప్రత్యేక కేటగిరీలో దివ్యాంగులకు 3 శాతం, సైనిక ఉద్యోగుల పిల్లలకు 1 శాతం, స్పోర్ట్స్ వారికి 0.5 శాతం, అలాగే ఈడబ్ల్యూఎస్ కోటా 10 శాతం ద్వారా భర్తీ చేయనున్నారు.

### ప్రవేశ అర్హతలు..

- 2022-23 విద్యాసంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
- డిసెంబర్ 31, 2023 నాటికి 18 ఏళ్లు మించకూడదు ,ఎస్సీ, ఎస్టీలకు 21 ఏళ్లు నిండకూడదు.

### ఇలా దరఖాస్తు చేసుకోండి..

- టీఎస్ ఆన్‌లైన్, మీ సేవ కేంద్రాలు admissions@rgukt.ac.in వెబ్‌సైట్ ద్వారా జూన్ 5 నుంచి 19 వరకు దరఖాస్తు చేసుకోవాలి.
- పీహెచ్, స్పోర్ట్స్, క్యాప్, ఎన్‌సీసీ దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు దరఖాస్తు పత్రాలను జూన్ 24 వరకు పంపించాలి.
- ఎంపికైన విద్యార్థుల జాబితాను జూన్ 26న విడుదల చేస్తారు.
- ఓసీ, బీసీ విద్యార్థులకు అప్లికేషన్ ఫీజు రూ. 500, ఎస్సీ, ఎస్టీలు రూ. 450 చెల్లించాలి.
- గ్లోబల్ కేటగిరీ వారు రూ. 1500 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి

### ఫీజుల వివరాలు..

- రాష్ట్రంలోని పాఠశాలలో చదివిన విద్యార్థులకు రూ. 37 వేలు చెల్లించాలి
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులైన వారు చెల్లించాల్సిన అవసరం లేదు.
- ఓసీ, బీసీ అభ్యర్థులకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 1000, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ. 500 చొప్పున, మెడికల్ ఇన్సూరెన్స్ ఫీజు రూ. 700 చెల్లించాలి.
- ఇతర రాష్ట్రాల విద్యార్థులకు రూ. 1.37 లక్షలు చెల్లించి దరఖాస్తు ద్వారా అడ్మిషన్ పొందవచ్చు.

మన తెలంగాణ
అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

# బాసర ట్రిపుల్ ఐటీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల



- జూన్ 5 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ
- దరఖాస్తు తుది గడువు జూన్ 19
- నోటిఫికేషన్ విడుదల చేసిన వైస్ చాన్సలర్ వెంకటరమణ, డైరెక్టర్ సతీష్ కుమార్

**మన తెలంగాణ/ బాసర :** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం బాసర 2023=2024 విద్యాసంవత్సరంలో ఆరేళ్ల సమీకృత బిటెక్ కోర్సులో ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల అయింది. బుధవారం ఆర్జియూకెటి పరిపాలన భవనంలో గల కాన్ఫరెన్స్‌లో హాల్ నందు ఆర్జియూకెటి వైస్ చాన్సలర్ వెంకటరమణ, డైరెక్టర్ సతీష్ కుమార్ సంయుక్తంగా నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జూన్ 5వ తేది నుంచి ప్రారంభమవుతుందని, దరఖాస్తు గడువు జూన్ 19 న ముగుస్తుందని వికలాంగులు, సిఏపి, ఎన్‌సిసి స్పోర్ట్స్, అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ తుది గడువ జన్ 24 వరకు ఉంటుందని, జూన్ 26వ తేదిన ప్రొవిజినల్ సీట్ల ఎంపిక జాబితాను ప్రకటిస్తామని, 1404 జనరల్ సీట్లు, స్పెషల్ కెటగిరి క్రింద 96 సీట్ల తో పాటు గ్లోబల్ సీట్లు 105 భర్తీ చేస్తామని డైరెక్టర్ సతీష్ కుమార్ వెల్లడించారు. తదనంతరం ఆర్జియూకెటి వైస్ చాన్సలర్ వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకారం రిజర్వేషన్లు పాటిస్తున్నామని పదవ తరగతిలో వచ్చిన జిపిఏ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ ప్రవేశాలు చేపడుతామని తెలిపారు. 1605 సీట్లు ఈ విద్యా సంవత్సరానికి అందుబాటులో ఉంటాయని దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఎటువంటి సందేహాలు ఉన్నప్పటికి నివృత్తి చేసుకోవడానికి మూడు హెల్ప్ లైన్‌లను అందుబాటులో తీసుకొస్తున్నామని 7416002245, 7416058245, 7416122245 నంబర్లకు కాల్ చేయవచ్చని పూర్తి వివరాలకు మా వెబ్ సైట్ www. rgukt. ac.in / www.admissions. rgukt.ac.in సంప్రదించాలని వివరించారు. అంతేగాకుండా సాంకేతిక విశ్వవిద్యాలయంలో వివిద కోర్సులో నూతన అంశాలును చేర్చే ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని దీనిపై విద్యాశాఖ వారితో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. విదేశీ యూనివర్సిటీలతో పలు ఒప్పందాలకు చర్చలు జరుపుతున్నామని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అడ్మిషన్స్ కోఆర్డినేటర్ డా. చంద్రశేఖర్‌రావు, కో ఆర్డినేటర్ డా. పావని, డా. దత్తు, టెక్నికల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్జీయూకేటీలో ప్రవేశాలకు 5 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**ముథోల్ (బాసర), న్యూస్‌టుడే:** బాసర ఆర్జీయూకేటీలో 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ప్రకటన వెలువడింది. ఉపకులపతి వెంకటరమణ, సంచాలకుడు సతీశ్‌కుమార్ బుధవారం వివరాలు వెల్లడించారు. మొత్తం 1,500 సీట్ల భర్తీకి ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నారు. వీటిలో 1,404 జనరల్ సీట్లు, 96 స్పెషల్ కేటగిరీ(దివ్యాంగులు) ఉంటాయి. వీటికి అదనంగా 105 గ్లోబల్ సీట్లు భర్తీ చేయనున్నారు. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుకు జూన్ 5 నుంచి ఆన్‌లైన్‌లో (www.rgukt.ac.in/ www.admissions.rgukt.ac.in) దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఉపకులపతి, సంచాలకుడు తెలిపారు. తుది గడువు జూన్ 19గా నిర్ణయించామని.. దివ్యాంగులు, సీఏపీ(సాయుధ సిబ్బంది పిల్లలు), ఎన్‌సీసీ, స్పోర్ట్స్ అభ్యర్థులు జూన్ 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జూన్ 26న ప్రొవిజన్ సీట్ల జాబితాను ప్రకటిస్తామని వెల్లడించారు. పదో తరగతి మార్కులు(జీపీఏ) ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ జులై 1న తొలి విడత ప్రవేశాలు చేపడతామన్నారు. విద్యార్థుల సందేహాల నివృత్తికి 3 హెల్ప్‌లైన్ నంబర్లు (7416002245, 7416058245, 7416012245) అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విశ్వవిద్యాలయంలో మిగిలిన ఇంజినీరింగ్ సీట్ల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ జారీ చేస్తామని వెల్లడించారు.